క్లుప్తంగా

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు



పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

ఆదిలాబాద్‌టౌన్: అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి హెచ్చరించారు. జైనథ్, బేల, తాంసి, భీంపూర్ మండలాల్లో అక్రమంగా కొంత మంది ఇసుక తరలించేందుకు డంపింగ్ చేస్తున్నారని అన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఆనంద్‌పూర్‌లో ఇసుక తవ్విన ప్రాంతాన్ని జైనథ్ సీఐ సాయినాథ్, ఎస్సై పురుషోత్తంలు బుధవారం సందర్శించినట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ పరీక్షలు



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

నార్నూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఐదు సబ్ సెంటర్ కేంద్రాల్లో వైద్యాధికారి రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం క్షయ తేమడ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మొత్తం 50 తేమడ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చరణ్ దాస్, పీహెచ్ఎన్‌వో సుశీల, రవి పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

ఇంద్రవెల్లి: మండలంలోని శంకర్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బగూడ మాజీ సర్పంచ్ తుంరం లక్ష్మణ్(36) బుధవారం మృతి చెందాడు. ఆయన కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబసభ్యులు పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించినా.. ఆరోగ్యం కుదుట పడలేదు. పరిస్థితి విషమించి బుధవారం రిమ్స్‌లో చికిత్సలు పొందుతు మృతి చెందాడు. మృత్యుడికి భార్య మీ రాబాయి, కుమారులు శివకుమార్, హిమతేజ ఉన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో డీసీవో మోహన్, తహసీల్దార్ శ్యాంసుందర్, ప్యాక్స్ సీఈవో నారాయణగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు పరచ సాయన్న, డీసీ రమణ, దుబ్బుల చంద్రశేఖర్, పడిపెలి గంగయ్య, రాథోడ్ సంతోష్, లక్కం శ్రీనివాస్, రాజేశ్వర్, సచిన్, మధుకర్, గాండ్ల రవి, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు లక్ష్యంతో చదవాలని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.సంగీత అన్నారు. తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో టాస్క్ సౌజన్యంతో కమ్యూనికేషన్ నైపుణ్యాలపై బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో స్థిరపడాలంటే నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల టీఎస్ కేసీ కోఆర్డినేటర్ శ్రావణి, టీఎస్ కేసీ మెంటార్ ఎండీ. ఇమ్రాన్ అలీ, టాస్క్ శిక్షకుడు మార్క్ లూయిస్ హార్సి, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానం

బోథ్: సొనాల మండలంలో తహసీల్దార్ మల్లేశ్‌ను బీజేపీ నాయకులు బుధవారం శాలువాతో సత్కరించారు. మండల అభివృద్ధికి బీజేపీ ముందు వరసలో ఉంటుందని మండల కన్వీనర్ బోరె రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

- బోథ్ పట్టణ మోచి సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజశేఖర్‌ను బుధవారం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మేరుగు భోజన్న, అప్పాల శ్రీనివాస్ రెడ్డి, కురుమే మహేందర్, భారే నాగేందర్, మెరుగు శ్రీనివాస్, బీరం చంద్రమోహన్, లాడి గిరీష్, ఆడేపు కిరణ్, గంగుల మల్లేశ్ పాల్గొన్నారు.

రైతువేదిక నిర్వహణ గాలికి..!



ఇది బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్మించిన మరుగుదొడ్డి. ప్రభుత్వం నుంచి నిర్వహన ఖర్చులు రాకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో రైతు వేదికకు వచ్చే అధికారులు, రైతులు ఇబ్బంది పడుతున్నారు.



బోథ్‌లోని రైతు వేదిక

- నిధులు నిలిపేసిన ప్రభుత్వం
- జిల్లాలోని 101 రైతు వేదికలకు రూ.90 లక్షలకు పైగా బకాయిలు

బోథ్: రైతు వేదికల నిర్వహణ భారంగా మారింది. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయి. 2022 సెప్టెంబర్ నుంచి రైతు వేదికల నిర్వహణకు నిధులు రావడం లేదు. దీంతో రైతు వేదికల నిర్వహణ వ్యవసాయ విస్తరణ అధికారులకు భారంగా మారింది. కొంత వరకు నిర్వహణకు సొంతగా ఖర్చు చేసుకుంటున్నారు. 2020లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో క్లస్టర్ల వారీగా రైతు వేదికలను నిర్మించిన ప్రభుత్వం వ్యవసాయ విస్తరణాధికారులను నియమించి రైతువేదికల నుంచి కార్యకలాపాలు సాగించాలని సంకల్పించింది. ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం కేటాయించిన వ్యవసాయ విస్తరణాధికారులు రైతు వేదికలో రైతులకు అందుబాటులో ఉంటూ, మిగతా సమయంలో క్షేత్రాలను సందర్శించి వారికి సలహాలివ్వాలని ఆదేశాలిచ్చింది. మంచినీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి నిర్వహణ ఖర్చులకు ప్రతీ నెలా రూ. 9 వేలు అందిస్తామని ప్రకటించింది. కానీ 2022 సెప్టెంబరు నుంచి వీటిని విడుదల చేయకపోవడంతో అధికారులు ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలోని 101 రైతు వేదికలకు రూ. 2,63,61,000 చెల్లించాల్సి ఉంది.

సొంతంగానే భరిస్తున్న ఏఈవోలు..

వ్యవసాయ విస్తరణాధికారులు రైతుల వేదికల్లో ఉంటూ ప్రతీ రోజూ రైతులకు సందేహాల నివృత్తితో పాటు సేవలను అందిస్తున్నారు. వ్యవసాయ విస్తరణతో పాటు అధికారులు కూర్చునేందుకు కుర్చీలు, బల్లలు, మైక్‌సైట్ వంటి సామగ్రిని ఏర్పాటు చేశారు. ప్రజా ఉపయోగ కార్యక్రమాలు వివిధ శాఖల సమావేశాలకు వీటిని వాడుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది. సమావేశం తరువాత రైతు వేదికను శుభ్రం చేసుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తరణ అధికారిపై పడుతోంది. ఒక కూలీని పెట్టి డబ్బులు ఇచ్చిన శుభ్రం చేయిస్తున్నారు. దీంతో వీటి నిర్వహణ ఏఈవోలకు భారంగా మారుతోంది. మరోవైపు మురుగుదొడ్లు శుభ్రం చేయడానికి నిధులు లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

రావాల్సిన నిధులు

జిల్లాలో రైతుల వేదికలు	101
పరిశుభ్రత, కాపలాదారు	రూ. 3,000
సమావేశాల ఖర్చు	రూ. 2,500
స్టేషనరీ, జిరాక్స్	రూ. 1,000
విద్యుత్ బిల్లులు	రూ. 1,000
తాగునీరు	రూ. 500
మరమ్మతుల కోసం	రూ. 1,000
ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలు	రూ. 2,63,61,000

ప్రతిపాదనలు పంపించాం



రైతు వేదికల నిర్వహణ కోసం ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదు. ఈ విషయమై ప్రభుత్వానికి నివేదించాం. పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయడానికి ప్రతిపాదనలు పంపించాం.

– శ్రీధర్ స్వామి, జిల్లా వ్యవసాయాధికారి

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు

ఉట్నూర్‌రూరల్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. బుధవారం మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు రామసత్యనారాయణ స్వామి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజాహితం కోసం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను మరవద్దు

ఉట్నూర్‌రూరల్: తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలను మరవద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రధాన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గోండి ధర్మ గురు హిరాసుక జయంతిలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంలో గోండి ధర్మ గురు హిరాసుక పాత్ర కీలకమైందన్నారు. ప్రధాన్ సమాజ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీచైర్మన్ జనార్దన్ రాథోడ్, ఉత్సవ కమిటీ పటేల్, దేవారి, మహిళలు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ఇచ్చోడ: మాజీ సీఎం ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఈనెల 17న ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్య సభ్యులు జోగినిపెల్లి సంతోష్‌కుమార్ నిర్వహించే వృక్షర్చన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హరిత సేన బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి గాడ్గే దీపక్, సభ్యులు ధీరజ్, తులసిరాం, స్వప్నిల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ: మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన గురు సాహెబ్ బండారా, మేళా కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన మథుర రాజ్‌పుత్ వారు ప్రతిఏడాది పున్నమి రోజు గురు సాహెబ్ ఆలయంలో బండారా, మేళా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జెడ్పీటీసీ జహీర్, పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండలంలోని సోయంగూడలోని శివలింగాలయాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ప్రముఖ మహరాజ్ రామ్‌సింగ్ మహారాజ్‌తో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం వీరిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. వీరి వెంట పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలుంటే తెలియజేయండి

బోథ్: మండలంలోని నక్కలవాడ గ్రామ పంచాయతీలోని కొత్తపల్లి, రేండ్లపల్లి గ్రామాల్లో బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహం వద్ద పూజలు చేశారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్నా.. తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం..

నేడు సమావేశం

ఇచ్చోడ: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల డ్రాఫ్ట్, పోలింగ్ కేంద్రాల జాబితా సంబంధించిన విషయాలపై రాజకీయ పార్టీతో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తామన్నారు.

మాంగ్ కులస్తులను గ్రూప్(2)లో ఉంచాలి

బజార్‌హత్నూర్: రాష్ట్రంలో ఎస్సీ కులంలో అత్యంత వెనుకబాటులో ఉన్న మాంగ్ కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్‌లో గ్రూప్(2)లో ఉంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోట్ముకులే మధుకర్ అన్నారు. బుధవారం తహసీల్దార్ శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. గోట్ముకులే విఠల్, సగోరే సచిన్, ఆకాష్, అంకుష్, సచిన్, పరుశురాం, సాయినాథ్, సూరజ్, శ్రీహరి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరండి

బోథ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల బుధవారం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. బుధవారం అధ్యాపకులు మర్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించి, పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోనే అడ్మిషన్ పొందాలని కోరారు.

'పట్టభద్రుల సమస్యల పరిష్కారం నరేందర్‌రెడ్డితోనే సాధ్యం'

బేల: పట్టభద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితోనే సాధ్యమని యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి, పట్టభద్రులను కలిశారు.

జాతీయ సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఉట్నూర్‌రూరల్: హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయంలో ట్రెండ్స్ అండ్ ఇన్‌సైడ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఎన్ఈపీ 2020 అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సులో ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు కుంరం శ్రీ నివాస్, జాదవ్ రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

పరామర్శ

గుడిహత్నూర్: మండలంలోని పలు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ బుధవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన మహాంకాళి ఆలయ వ్యవస్థాపక పూజారి గోండ్ శంకర్ మహరాజ్ ఇటీవల గుండెపోటు మృతి చెందడంతో ఉదయం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సమాది వద్ద నివాళులర్పించారు. ముండే సరస్వతిబాయి, గంగమ్మ, షేక్ హఫీజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కుంటాల రాములు

ఎదులాపురం: ఎండీఎం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ ఎండీఎం యూనియన్ అత్యవసర సమావేశం నిర్వహించారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, కార్మికులకు యూనిఫాంలు, కనీస వేతనాలు అందించాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మి, నాగమణి, రాంబాయి, శ్రీదేవి, ఆశమ్మ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యాన్ని వందశాతం సాధించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బల్దియా రెవెన్యూ అధికారి, ఆర్ఐలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వసూలు చేయాల్సిన ఆస్తి పన్నుల లక్ష్యం, ఇప్పటి వరకు వసూలైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు గడువు సమీపిస్తున్నందున వసూళ్ల ప్రక్రియను వేగంతం చేయాలన్నారు. మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాంటి వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలన్నారు. సమావేశంలో రెవెన్యూ అధికారి స్వామి, ఆర్ఐలు సుదర్శన్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి సప్తాహం

ఉట్నూర్‌రూరల్: మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ఈనెల 18 నుంచి 25 వరకు హరినామ సప్తాహం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ రోజు ఉదయం నుంచి రాత్రి 12 గంటల వరకు భజనలు, కీర్తనలు, అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

కుష్ఠు రహిత సమాజాన్ని నిర్మించాలి



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

నేరడిగొండ: కుష్ఠు రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈవో పవార్ రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీతో పాటు మండలంలోని రాజుల తండా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆశ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి పరీక్షించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామస్తులతో పాటు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ప్రధానోపాధ్యాయురాలు అశ్విని, శ్రీదేవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, సాయన్న, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణ మహోత్సవం



వీరబ్రహేంద్రస్వామి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఇచ్చోడ: మండల కేంద్రంలో బుధవారం వీరబ్రహ్మేంద స్వామి గోవిందమాంబ కల్యాణాన్ని ఘనంగా నిర్వహిచారు. ఉదయం 11 గంటలకు ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం కల్యానం జరిపించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, లోక శిరీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూలాజీబాబా ఆలయ వార్షికోత్సవం

మండలంలోని ఇస్లాంనగర్ వద్ద పూలాజీబాబా 37వ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పూలాజీబాబా భక్తుడు హింగ్లే కేశవ్ ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సంజీవ్ జాదవ్, ముఖరా(బి) మాజీ సర్పంచ్ అడవ్ మారుతి, పాండురంగ్, కొండిబాలు పాల్గొన్నారు.

అన్నివర్గాల హితమే బీఆర్ఎస్ లక్ష్యం



మసీద్ పనులు పరిశీలిస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: అన్ని వర్గాల హితమే లక్ష్యంగా బీఆర్ఎస్ లక్ష్యమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణంలోని పురాతన జామా మసీదుతో పాటు చమన్‌వాలే బాబా కమిటీ హాల్ అభివృద్ధి పనులు పూర్తయిన నేపథ్యంలో బుధవారం సందర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మసీదు అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు విడుదల చేయించినట్లు తెలిపారు. ఆయన వెంట మసీద్ కమిటీ సభ్యులు ఇస్రాత్ హుస్సేన్, బాబు, సయ్యద్ ఇనాయక్ అలీ, అజయ్, అష్రఫ్, అథరుల్లా జాహుర్, ఫేరోజ్, ఐషాన్, అయ్యుబ్, అంజద్ ఉన్నారు.

ఆదివాసీ సంస్కృతికి పెద్దపీట

ఆదిలాబాద్‌రూరల్: ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. బుధవారం మండలంలోని వాన్‌వాట్ గ్రామంలో ఆదివాసీ పర్ధాన్ సమాజ్ ఆధ్వర్యంలో హీరాసుక జయంతి నిర్వహించారు. హీరాసుక చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సైతం శుక్లాల్, కిషన్, దమ్మ పాల్, మోతిరాం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ఫణీంధర్

సిరికొండ: మండల ప్రజలకు అందుబాటులో తమ సమస్యల పరిష్కారానికి చేయాలని మండల ప్రత్యేకాధికారి డీఎల్‌పీవో ఫణీంధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతువేదికలో నిర్వహించిన ప్రజావాణి ప్రజాఫిర్యాదుల బహిరంగ విచారణ వేదికలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రానికి వెళ్లకుండా మండలంలోనే సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ తుకారం, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో సంతోష్ కుమార్, వ్యవసాయాధికారి శారద, మిషన్ భగీరథ ఏఈ జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం మండల ప్రత్యేకాధికారి డీసీవో మోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పైలెట్ ప్రాజెక్ట్ ప్రజావాణి, ప్రజాఫిర్యాదుల పరిష్కార కేంద్రంలో ఫిర్యాదుల బహిరంగ విచారణ నిర్వహించారు. 37 దరఖాస్తులు అందగా అందులో 19 మంది బాధితులు హాజరయ్యారు. గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ, రుణమాఫీ, రైతుభరోసా, పింఛన్‌లపై ఫిర్యాదులను నివృత్తి చేశారు. 17 మంది హాజరు కాకపోవడంతో వారి సమస్యలను వారి ఇంటి వద్దకు వెళ్లి పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, ఏవో గౌస్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, విద్యాసాగర్‌రెడ్డి, నూర్‌సింగ్, రామారావ్, శ్రీనివాస్, సంతోష్, సాయికృష్ణ, రమాకాంత్ పాల్గొన్నారు.

ప్రజావాణితో ప్రజలకు మేలు

- రాజస్థాన్ సామాజిక కార్యకర్త నిఖిల్‌డే



కలెక్టర్‌తో సమావేశమైన నిఖిల్ దే

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన పైలెట్ ప్రజావాణి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని రాజస్తాన్ రాష్ట్రానికి చెందిన సామాజిక కార్యకర్త, భారతీయ మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్, సివిల్ సొసైటీ యాక్టివిటీ నిఖిల్ డే అభిప్రాయపడ్డారు. వివిధ మండల కేంద్రాల్లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న పైలట్ ప్రజావాణి బహిరంగ విచారణలో పాల్గొన్న ఆయన అధికారులు అర్జీలపై స్పందించే తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన కలెక్టర్ రాజర్షి షాతో సమావేశమయ్యారు. అన్ని శాఖల అధికారులు కలిసి బహిరంగ విచారణ చేపట్టడం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉందని జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. ఆయన వెంట కిసాన్ మిత్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ హర్ష ఉన్నారు.

జనసంద్రంగా రాములగుట్ట జాతర



దర్శించుకుంటున్న భక్తులు

తాంసి: మండలంలోని పాలోడి శివారులో ఉన్న రాములగుట్టపై జాతర భక్తజనసంద్రంగా మారింది. బుధవారం చివరి రోజు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి రాములవారిని దర్శించుకున్నారు. గత నాలుగు రోజులుగా హోమం, అర్చన, భజనలతో పాటు కుంకుమార్చన, దీపోత్సవం నిర్వహిస్తున్నారు. జాతర చివరి రోజు శ్రీసీతారాముల కల్యాణాన్ని పండితులు జూకంటి సతీష్, వీరయ్య, గంగాధర్ మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. మహారాష్ట్ర నుంచి కూడా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాంరెడ్డి, సతీశ్‌రెడ్డి, లింగారెడ్డి, ఆశన్న, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

కుంభమేళాలో ఇచ్చోడ కళాకారుల ప్రదర్శన



నృత్యప్రదర్శన ఇస్తున్న ఆదివాసీ కళాకారులు

ఇచ్చోడ: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళాలో మంగళవారం రాత్రి మండలంలోని దూబార్‌పేట్‌కు చెందిన ఆదివాసీ కళాకారులు కొమ్ము నృత్యం ప్రదర్శించి అందరినీ అలరించారు. కుంభమేళాలో నిర్వహిస్తున్న కళాగ్రామ్ ఉత్సవాల్లో నృత్యప్రదర్శన చేయడానికి సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగ్‌పూర్ నుంచి వీరికి ఆహ్వానం అందించి. ఈ మేరకు ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ ఆధ్వర్యంలో కళాకారులు చిట్టిబాబు, సారయ్య, వీరయ్య, సమాకరావు, అజిత, రేఖ, తులసి, సుష్మిత పాల్గొన్నారు.